# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్



- ఉమ్మడి జిల్లాలో రంజాన్ సందడి..
- ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రార్థనలు
- ప్రజాప్రతినిధుల ప్రత్యేక ప్రార్థనలు

03


అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

సోమవారం 31, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :45 | పేజీలు :05




## పేదల కడుపు నింపడమే లక్ష్యం

- సన్నబియ్యం పథకం చరిత్రాత్మకం
- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సన్నబియ్యం పంపిణీ

03



02

# కడవెండి కంటతడి

### ఛత్తీగఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

### దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక మృతి

- పోస్టుమార్టం పూర్తి.. ఎల్లుండి స్వగ్రామానికి మృతదేహం
- పార్టీ ప్రింట్రింగ్ ప్రెస్ ఇన్‌చార్జిగానూ కీలక బాధ్యతలు
- పీపుల్స్‌వార్ అగ్రనేత సంతోష్‌రెడ్డి అడుగుజాడల్లో అడవిబాట..
- రేణుక సోదరుడు కూడా గతంలో మావోయిస్టు పార్టీలో అగ్రనేత..
- కొన్నేండ్ల కింద లొంగిపోయిన వెంకట కిషన్ ప్రసాద్
- వారం రోజుల వ్యవధిలో నెలకొరిగిన ఇద్దరు ఓరుగల్లు బిడ్డలు

పోరాటాల పురిటి గడ్డ కడవెండి కంటనీరు పెట్టింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి, విప్లవోద్యమానికి ఊపిరులూదిన గ్రామం మరో పోరు బిడ్డను కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఇవాళ జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి నేలకొరిగారు. 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన రేణుక అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం పార్టీలోని ప్రింట్రింగ్ ప్రెస్ ఇన్‌చార్జిగా కూడా కొనసాగుతున్నట్లు సమాచారం. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఆమె మృతదేహానికి పోస్టుమార్టం పూర్తికాగా, ఎల్లుండి స్వగ్రామానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి




05

# రిజెక్ట్ యాక్సెప్ట్!

- ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పథకాన్ని చేపట్టిన ప్రభుత్వం
- నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఓ గోదాం వద్ద సన్న బియ్యం రిజెక్ట్
- మరో గోదాం వద్ద అదే ఐదు ఏసీకేల సన్న బియ్యం యాక్సెప్ట్
- ఆ రెండు గోదాములూ పౌర సరఫరాల సంస్థకు చెందినవే
- స్వప్రయోజనాల కోసం రైస్ మిల్లర్లకు సహకరిస్తున్న వైనం
- భూపాలపల్లి జిల్లాలో ఇదీ పరిస్థితి
- రేపటి సంచికలో పూర్తి వివరాలు

### అక్రమాల్లో తగ్గేదేలే అంటున్న కొందరు సివిల్ సప్లై అధికారులు

పేదలకు సన్న బియ్యం అందజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ప్రజలు దొడ్డు బియ్యం తినలేరనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టామని, ఏప్రిల్ ఒకటి నుంచి ప్రతి చౌక దుకాణంలో రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు సన్నాహాలు చేస్తుంది. ఆయా శాసన సభ నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సోమవారం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఇదిలా ఉంటే పౌరసరఫరాల సంస్థలోని అధికారులు కొందరు ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కనపెట్టి తమ స్వప్రయోజనాలే టార్గెట్ గా ముందుకు వెళ్తున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారు. – అక్షరదర్బార్, హనుమకొండ

---

### స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి
- పదాధికారుల సమావేశంలో దిశానిర్దేశం

05

### వాహనదారులకు షాక్

- ఔటర్‌పై పెరిగిన టోల్ ఛార్జీలు
- రేపట్నుంచి అమలు

05

### ఎల్ఆర్ఎస్ ఆదాయం రూ. 94 కోట్లు..

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక






# కంటతడి!

## ఛత్తీగఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

- దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక మృతి..
- పోస్టుమార్టం పూర్తి.. ఎల్లుండి స్వగ్రామానికి మృతదేహం
- పార్టీ ప్రింట్రింగ్ ప్రెస్ ఇన్‌చార్జిగానూ రేణుక కీలక బాధ్యతలు
- పీపుల్స్‌వార్ అగ్రనేత సంతోష్‌రెడ్డి అడుగుజాడల్లో అడవి బాట..
- ఆమె సోదరుడు కూడా గతంలో మావోయిస్టు పార్టీలో అగ్రనేత..
- కొన్నేండ్ల కింద లొంగిపోయిన వెంకట కిషన్ ప్రసాద్
- వారం రోజుల వ్యవధిలో నెలకొరిగిన ఇద్దరు ఓరుగల్లు బిడ్డలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: పోరాటాల పురిటి గడ్డ కడవెండి కంటనీరు పెట్టింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి, విప్లవోద్యమానికి ఊపిరులూదిన గ్రామం మరో పోరు బిడ్డను కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఇవాళ జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి నేలకొరిగారు. 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన రేణుక అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం పార్టీలోని ప్రింట్రింగ్ ప్రెస్ ఇన్‌చార్జిగా కూడా కొనసాగుతున్నట్లు సమాచారం. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఆమె మృతదేహానికి పోస్టుమార్టం పూర్తికాగా, ఎల్లుండి స్వగ్రామానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. రేణుక తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ కాగా, ప్రస్తుతం వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఇద్దరు సోదరులు ఉన్నారు. ఒకరు న్యాయవాది కాగా మరొకరు ఢిల్లీలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. కాగా, వారం రోజుల క్రితమే ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు అంకేశ్వరం సారయ్య మృతి చెందగా.. తాజాగా ఇవాళ మరో అగ్రనేత రేణుక ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు.

### 1999లో భర్త సంతోష్ రెడ్డి ఎన్ కౌంటర్..

రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి తిరుపతిలో ఎల్ఎల్‌బీ చేస్తున్న సమయంలో అప్పటికే పీపుల్స్‌వార్‌లో కీలక నేతగా ఉన్న గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అలియాస్ మహేష్‌తో పరిచయం ఏర్పడింది. చదువు పూర్తయిన తర్వాత ఆయన అడుగుజాడల్లోనే రేణుక సైతం పోరుబాట పట్టింది. ఆ తర్వాత వీరిద్దరూ వివాహం చేసుకున్నట్లు సమాచారం. సంతోష్ రెడ్డి ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరినిగా విప్లవోద్యమంలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్‌గా, కొనసాగుతున్నారు. 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన పార్టీలోని ప్రింట్రింగ్ ప్రెస్ కూడా ఇన్‌చార్జిగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు అటవీ ప్రాంతంలో 1999 డిసెంబర్ 2న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి అలియాస్ మహేష్‌తోపాటు నల్లా ఆదిరెడ్డి అలియాస్ శ్యామ్, శీలం నరేష్ అలియాస్ మురళి ప్రాణాలు కోల్పోయారు. కొయ్యూరు మృతవీరుల త్యాగానికి చిహ్నంగా, ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టు అమరుల ప్రథమ వర్ధంతి సందర్భంగా నాటి పీపుల్స్‌వార్ కేంద్ర కమిటీ నాయకత్వం పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (పీజీఏ)ని 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసింది. 2004 సెప్టెంబర్ 21న సీపీఐ మావోయిస్టుగా అవతరించగా దీంతో పీపుల్స్ గెరిల్లా ఆర్మీని పీపుల్స్ లిబిరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ)గా మార్చి ప్రతి ఏడు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇది పార్టీలో సైనిక విభాగంగా పనిచేస్తోంది.

### కుటుంబ నేపథ్యం..

రేణుక తల్లిదండ్రులు గుమ్మడవెల్లి సోమయ్య, జయమ్మ. తండ్రి సోమయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆమె సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ అలియాసీ జీవీకే, అలియాస్ ఉసేండి మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేసి కొన్నేళ్ల క్రితం లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో సీనియర్ జర్నలిస్టుగా, బీబీసీ ఛానల్‌లో ప్రతినిధిగా పని చేస్తున్నారు. మరో సోదరుడు హైదరాబాద్‌లో న్యాయవాదిగా కొనసాగుతున్నట్లు సమాచారం. కొన్నేండ్ల కింద రేణుక కుటుంబం కడవెండి నుంచి మోత్కూరుకు వెళ్లి పోయింది. ఆ తర్వాత అక్కడ నుంచి హైదరాబాద్‌కు ఫిఫ్ట్ అయ్యారు.

### అమరుల పల్లె కడవెండి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మావోయిస్టులకు కంచుకోట లాంటి గ్రామాల్లో కడవెండి ఒకటి. 1980, 90 దశకంలో ఇక్కడ యువకులు చాలా మంది రైతు కూలీ ఉద్యమాలు, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. పీపుల్స్‌వార్ పార్టీలో కీలకంగా పనిచేశారు. ఈ గ్రామానికే చెందిన ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అలియాస్ మహేష్ కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. కొయ్యూరులో 1999 డిసెంబర్ 2న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ అలియాసీ జీవీకే, అలియాస్ ఉసేండి మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేసి కొన్నేళ్ల క్రితం పోలీసులకు లొంగిపోయారు. తాజాగా ఆయన సోదరి గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి ఇవాళ జరిగిన ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో నేలకొరిగారు.

# న్యాయం చేయండి

- సోమారెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- ఈనెల 29న ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు మృతి
- కేసు నుంచి తప్పించాలని ఒత్తిడి చేస్తున్నారంటూ బాధిత కుటుంబం ఆవేదన

అక్షరదర్బార్, జనగామ: పోస్ట్ ఆఫీస్ నుండి వృద్ధాప్య పింఛన్ తీసుకొని వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడు గొడుగు గౌరయ్య మృతి చెందాడు. జనగామ జిల్లా కొడకండ్ల మండలం రంగాపురంలో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనం నడపటం వల్లే దుర్ఘటన చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ట్రాక్టర్‌కి ఎలాంటి ఇన్సురెన్స్ లేకపోవగా, డ్రైవర్‌కి లైసెన్స్ లేదని తెలిపారు. ఉగాది పండుగ రోజు వృద్ధుడి ప్రాణాన్ని బేరం ఆడి కుటుంబంతో రూ. 10 లక్షలు డీల్ కుదుర్చుకొన్నట్లు సమాచారం, కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. కొడకండ్ల ఎస్సై పెద్ద మనుషులని బెదిరిస్తూ కేసు కాకుండా కాపాడుతున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. పాలకుర్తి ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు కీలకంగా ఉండి, అన్ని రకాలుగా ప్రలోభాలకి గురిచేస్తూ చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని బెదిరిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ యజమాని సోమారెడ్డిపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయంచేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.





# ఏకంగా ఏడు కొలువులు..

- వరంగల్ కుర్రాడు ఐతు నితీష్ అద్భుత ప్రతిభ
- గతంలో గ్రూప్ 2, 3, 4తోపాటు సింగరేణి ఉద్యోగాలు
- టీజీపీఎస్సీ డీఏవోగా సెలెక్ట్
- ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా కొలువు
- తాజాగా గ్రూప్ 1లో 500 మార్కులు.. 51వ ర్యాంక్
- డిప్యూటీ కలెక్టర్ పోస్టును ఆశిస్తున్న నితీష్



అక్షరదర్బార్, వరంగల్: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా ఏడు ఉద్యోగాలు కొల్లగొట్టి ఔరా అనిపించుకుంటున్నారు వరంగల్‌కు చెందిన ఐతు నితీష్. ఇప్పటికే గ్రూప్ 2, 3, 4తోపాటు సింగరేణి, ఎస్సెస్సీ సీజీఎల్‌లో సత్తాచాటారు. టీజీపీఎస్సీ డీఏవోగా సెలెక్ట్ అయ్యారు. ప్రతిష్టాత్మకమైన యూపీఎస్సీ పరీక్షలోనూ ప్రతిభచూపారు. ప్రస్తుతం ఈపీఎఫ్‌వోలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌గా కొలువు చేస్తున్నారు. తాజాగా వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 500 మార్కులు పొంది 51వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే కొలువు సులువే అని నిరూపించారు. ఎంతో మంది నిరుద్యోగ యువకులకు స్ఫూర్తిగా నిలిచారు.

### సాధారణ కుటుంబం..

ఐతు నితీష్ తండ్రి ఐతు వీరేష్, తల్లి మంజుల. వరంగల్‌లోని బ్యాంక్ కాలనీ లక్ష్మీ కస్తూరి టవర్‌లో నివాసం ఉంటున్నారు. తండ్రి వ్యాపారికాగా, తల్లి గృహిణి. వరంగల్‌లోని లర్నర్స్‌ల్యాండ్ స్కూల్‌లో టెన్త్ వరకు చదివిన నితీష్. హైదరాబాద్‌లోని శ్రీగాయత్రి కళాశాలలో ఇంటర్ పూర్తిచేశాడు. చైతన్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ అభ్యసించారు. ఆ తర్వాత ఐదుసార్లు సివిల్స్ రాశాడు. ఈ క్రమంలోనే ఎలాంటి కోచింగ్ లేకుండా గ్రూప్ 1కు సిద్ధమయ్యారు. తన ర్యాంక్‌కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్నారు ఐతు నితీష్. గ్రూప్ 1 కొలువు సాధించడం చాలా సంతోషంగా ఉందంటున్నారు. తను ఈ విజయం సాధించడం వెనుక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉందని అంటున్నారు. ఈసందర్భంగా తల్లిదండ్రులతోపాటు సోదరుడు సాయికృష్ణ – వదిన తేజస్వికి ఐతు నితీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## చలివేంద్రం ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని గందె సీతారాములు అండ్ కంపెనీ యజమాని గందె సత్యానందం ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు శిరీష దంపతులు పాల్గొన్నారు.



## ఉన్నత విద్యతోనే సమాజంలో గుర్తింపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

అక్షర దర్బార్, నర్సంపేట : ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు సోమవారం నర్సంపేట పట్టణంలో ని ద్వారకా పేటలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల (బాలికలు) ను జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్శనలో పదవతరగతి విద్యార్థుల తో ఇట్రాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించారు.10వ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థినులకు బంగారు భవిష్యత్ కి టర్నింగ్ పాయింట్ అని వారు అన్నారు.అనంతరం కిచెన్, స్టార్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్,కిచెన్ ను అస్తవ్యస్తంగా అపరి శుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు ఉన్నారు.

# సన్నబియ్యం పేదలకు వరం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- గురిజాలలో సన్న బియ్యం పంపిణీ



అక్షర దర్బార్, నర్సంపేట: సన్నబియ్యం పంపిణీ పేద ప్రజలకు వరమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం మండలంలోని గురిజాల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ సత్యశారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో ఉమారాణి,నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థుల అరెస్టు హేయమైన చర్య

- విడుదల చేయకుంటే ఉద్యమమే
- పరకాల ఎస్ఎఫ్ఐ నాయకులు



అక్షర దర్బార్, పరకాల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టుకు నిరసనగా పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదనీ, తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ, పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్, బొక్కల పాటి బన్నీ పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో ఉత్తమ ర్యాంకర్ కు సన్మానం



అక్షర దర్బార్, చిట్యాల : గ్రూపు వన్ లో 70 ర్యాంకు సాధించిన విద్యా కుసుమం చిట్యాల మండలంలోని గుంటూరు పల్లె గ్రామాని కి చెందిన వెల్ది గోపికృష్ణ గారిని చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక మండల అధ్యక్షులు గూడపు రజనీకాంత్ వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్ కలిసి అభినందించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూపు 1 లో స్టేట్ లో 70 ర్యాంకు జోనల్ 38వ ర్యాంకు సాధించడం గర్వకారణమని, ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి చదువునే నమ్ముకుని , గ్రూప్ 1లో ఉత్తమ ర్యాంకు సాధించడం చాలా ఆనందదాయకమని అన్నారు అనంతరం వారు శాలువాతో సత్కరించారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40 లక్షల జనాభా కలిగిన లంబాడీ, బంజారాలు మాట్లాడే మాతృ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు, గిరిజన ఎమ్మెల్యేలకు తెలంగాణ బంజారా సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ జి వీరన్న, అధ్యక్షుడు జి సజ్జన్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎల్ దాస్యనాయక్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చడం వల్ల, అన్ని యూనివర్సిటీల్లో ప్రత్యేక శాఖ ఏర్పడుతుందని, పాఠ్యపుస్తకాల్లో మన చరిత్ర ప్రచురించబడుతుందని, భాషకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు భద్రపరచబడి, రికార్డు చేయబడి, భావితరాలకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించబడతాయని, ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని, దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



## డబ్ల్యూటీఐటీసీ గౌరవ కార్యదర్శిగా ఈవీ

అక్షరదర్బార్, హనుమకొండ: వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) గౌరవ కార్యదర్శి, సలహాదారుడిగా హనుమకొండకు చెందిన సామాజికవేత్త ఈవీ శ్రీనివాస్ రావును సంస్థ స్థాపకుడు సందీప్ మక్తాలా నియమించారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో, తెలుగు ప్రజల ఐటీ రంగ పురోగతికి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. డబ్ల్యూటీఐటీసీ బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఈవీ శ్రీనివాస్ రావు తెలిపారు.

# నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం..

- జాబ్ మేళాను వినియోగించుకోవాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4న మెగా జాబ్మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు అన్ని అర్హత పత్రాలతో రావాలని ఆయన సూచించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.



## ఘనంగా గుండ బ్రహ్మయ్య జాతర

### పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

అక్షర దర్బార్, సంగెం : సంగెం మండలం గవిచర్ల గ్రామంలో గుండ బ్రహ్మయ్య జాతర ఘనంగా జరిగింది. జాతరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, గీసుకొండ ఎంపీపీ భీమ గాని సౌజన్య పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ..



అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండలం బావ్ సింగ్ పల్లెలో ఇటీవల మృతి చెందిన మెరుగు లింగయ్య కుటుంబ సభ్యుల్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంక ట ర మ ణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పువ్వమ్మ పాట ఆవిష్కరణ..

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి : ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ వివేకానంద సేవా సమితి ఫౌండర్ సంజీవరావు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ చేతుల మీదుగా పత్తి పువ్వమ్మ పాట సీడీని ఆవిష్కరించినట్లు పాట రచయిత దాసారపు నరేష్ తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ పత్తి పువ్వు పాటలు పత్తి పువ్వు మానవ సమాజానికి చేస్తున్న సేవను కళ్ళను కట్టినట్టు వివరించడం రచయిత గొప్ప తనమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సినీ నటులు ఆర్ఎస్ నంద గాయకులు మధు రోజా సంధ్య మ్యూజిక్ డైరెక్టర్ కిట్టు ఎన్ఎస్ఆర్ ఫౌండర్ సంపత్ రావు , కవులు గాయకులు పాల్గొన్నారు.



చల్లా ధర్మారెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు



పరకాలలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



# ఘనంగా రంజాన్

### ఈద్గాల్లో ముస్లింల ప్రార్థనలు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

### వేడుకల్లో పాల్గొన్న తాజా, మాజీ ఎమ్మెల్యేలు,




అక్షర దర్బార్, నర్సంపేట/నెక్కొండ : ముస్లింలకి అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట, నెక్కొండ పట్టణాల్లో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు పవిత్రమైన సమయం అని అన్నారు. కార్యక్రమంలోనర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ కొల్లి వెంకట సుబ్బారెడ్డి మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఎండి అన్వర్ తాజ్ హోటల్ సోదరులు షమీం షఫీక్ నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి మహమ్మద్ ఖలీల్ దొడ్డ విజయ్ తాళ్లూరి నరసింహస్వామి పోలిశెట్టి భాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కొత్తకొండ గణేష్ పేరాల ఉపేందర్ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ మూసిన శ్రీనివాస్ గుంటుపల్లి ప్రభాకర్ రావు మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి వజ్రాల వెంకట్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి రామారపు రాము యాకుబ్ పాష ఇబ్రహీం ఎండి అఫ్జల్ అమీర్ యాకుబ్ పాషా సలీం పాల్గొన్నారు

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల : మండల కేంద్రంలోని కౌసర్ మజీద్ ఆవరణలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్, మసీదు కమిటీ అధ్యక్షులు అజ్మత్ మియా, కార్యదర్శి హైదర్ పాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు

### మరిపెడలో..

అక్షర దర్బార్,మరిపెడ : రంజాన్ సందర్భంగా పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ ఇంట్లో జరిగిన వేడుకల్లో జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, అచ్చుత రావు పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, పాను గోతు వెంకన్న పాల్గొన్నారు.

### పరకాల ప్రజలపై అల్లా దయ ఉండాలి : సోదా

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలతో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ సమన్వయ సమితి సభ్యులు సోద రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచగిరి జయమ్మ,ఎండి రంజాన్ ఆలీ, ఒంటేరు రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, మడికొండ శ్రీను, బొమ్మ కంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





### మాజీ ఎమ్మెల్యే చల్లాకు సత్కారం

అక్షర దర్బార్, సంగెం : రంజాన్ పండుగ సందర్భంగా సంగెం మండలానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ, యాకుబ్ పాషా తదితరులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డిని సత్కరించి, స్వీట్ తినిపించారు. ముస్లింలు మాజీ ఎమ్మెల్యే చల్లా శుభాకాంక్షలు తెలిపారు.



మరిపెడలో..



చిట్యాలలో..



పరకాలలో మాట్లాడుతున్న సోదా రామకృష్ణ

# రిజెక్ట్ యాక్సెప్ట్!

- ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పథకాన్ని చేపట్టిన ప్రభుత్వం
- అక్రమార్కుల తగ్గేదేలే అంటున్న కొందరు సివిల్ సప్లై అధికారులు
- నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఓ గోదాం వద్ద సన్న బియ్యం రిజెక్ట్
- మరో గోదాం వద్ద అదే ఐదు ఏసీకేల సన్న బియ్యం యాక్సెప్ట్
- ఆ రెండు గోదాములూ పౌర సరఫరాల సంస్థకు చెందినవే
- స్వప్రయోజనాల కోసం రైస్ మిల్లర్లకు సహకరిస్తున్న వైనం
- భూపాలపల్లి జిల్లాలో ఇదీ పరిస్థితి
- రేపటి సంచికలో పూర్తి కథనం



అక్షరదర్బార్, హనుమకొండ : పేదలకు సన్న బియ్యం అందజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ప్రజలు దొడ్డు బియ్యం తినలేరనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టామని, ఏప్రిల్ ఒకటి నుంచి ప్రతి చౌక దుకాణంలో రేషన్ కార్డు దారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు సన్నాహాలు చేస్తుంది. ఆయా శాసనసభ నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సోమవారం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఇదిలా ఉంటే పౌరసరఫరాల సంస్థలోని అధికారులు కొందరు ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కనపెట్టి తమ స్వప్రయోజనాలే టార్గెట్ గా ముందుకు వెళ్తున్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారు.

### - అక్రమార్కుల్లో తగ్గేదేలే

ఈ క్రమంలో సదరు అధికారులు అక్రమార్కుల్లో తగ్గేదేలే అనే రీతిలో అందిన కాడికి దండుకుంటూ నాణ్యత లేని సన్న బియ్యం రేషన్ కార్డుదారులకు పంపిణీ జరిగేలా రైస్ మిల్లర్లకు తమ వంతు హెల్ప్ చేస్తున్నారు. ఇందులో భాగంగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని సన్నబియ్యాన్ని రైస్ మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద తీసుకుంటున్నారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలో ఇదే జరిగింది. ఈ జిల్లాలోని ఓ బాయిల్డ్ రైస్ మిల్లు యజమాని కొద్ది రోజుల క్రితం ఐదు ఏసీకేల (1450 క్వింటాళ్ల) సన్న బియ్యాన్ని డెలివరీ చేసేందుకు లారీల ద్వారా పౌరసరఫరాల సంస్థకు చెందిన ఒక గోదాం వద్దకు తీసుకెళ్లగా పరీక్షలు జరిపిన అధికారి రిజెక్ట్ చేశారు. దీంతో సదరు మిల్లర్ ఈ బియ్యాన్ని ఇదే సంస్థకు చెందిన మరో గోదాం వద్దకు తీసుకెళ్లగా అధికారి ఎలాంటి పరీక్షలు జరపకుండానే యాక్సెప్ట్ చేశారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఓ అధికారి రిజెక్ట్ చేసిన సన్న బియ్యాన్ని మరో అధికారి యాక్సెప్ట్ చేయటం ఇపుడు ఇండస్ట్రీలో సర్వత్రా చర్చనీయమైంది. అంతేకాదు ఇదే మిల్లర్ కు చెందిన అదే క్వాలిటీ గల మరో ఐదు ఏసీకేల సన్న బియ్యం కూడా రెండో గోదాం వద్ద యాక్సెప్ట్ అయినట్లు తెలిసింది. నాణ్యతలేని బియ్యాన్ని డెలివరీ చేసిన బాయిల్డ్ రైస్ మిల్లర్ ఎవరు?, రిజెక్ట్, యాక్సెప్ట్ చేసిన గోదాముల అధికారులెవరు?, అసలేమి జరిగింది?, ఎంతకాలంగా ఇలా జరుగుతుంది? అనే వివరాలు రేపటి సంచికలో...



# పేదల కడుపు నింపడమే లక్ష్యం

- సన్నబియ్యం పథకం చరిత్రాత్మకం
- ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- భూపాలపల్లిలో సన్న బియ్యం పంపిణీ

అక్షరదర్బార్, భూపాలపల్లి: రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఆదాయం రూ.94 కోట్లు

- ఇప్పటి వరకు 14 వేల ప్లాట్ల క్రమబద్ధీకరణ
- ప్రణాళిక అధికారులకు మేయర్ సుధారాణి అభినందన



అక్షరదర్బార్, వరంగల్ : 25 శాతం రిబేట్ తో ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా సమారు 14 వేల ప్లాట్లను క్రమబద్ధీకరించి ఇప్పటి వరకు బల్దియా దాదాపు రూ 94 కోట్ల ఆదాయం సేకరించిందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నివృత్తి కౌంటర్ను మేయర్ గుండు సుధారాణి సోమవారం సందర్శించి ఎల్ఆర్ఎస్ కు సంబంధించి ప్రజల సందేహాలను పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద దా. ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, పట్టణ ప్రణాళికా, బల్దియా అధికారులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది సమష్టిగా సెలవు రోజుల్లోనూ కృషి చేసి లక్ష్యాన్ని సాధించడం పట్ల మేయర్ అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సోమవారం 25 శాతం రిబేట్ తో అనధికార ప్లాట్ల క్రమబద్ధీకరణకు సోమవారం రంజాన్ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా పది కౌంటర్లను నిర్వహిస్తూ ప్రజల సందేహాలు నివృత్తి చేయడం వల్ల రూ. 94 కోట్లు సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంకండి

- కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- పదాధికారుల సమావేశంలో దిశానిర్దేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్రెడ్డి అన్నారు. కాంగ్రెస్కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని, పోరాటాలకు సిద్ధం కావాలని కిషన్రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇవాళ హైదరాబాద్లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్రెడ్డి చర్చించారు.

### రైతుల తరపున పోరు బాట

సంస్థాగత వ్యవహారాలపై కిషన్రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరుబాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్రెడ్డి విమర్శించారు.

# వాహనదారులకు షాక్

- ఔటర్ పై పెరిగిన టోల్ ఛార్జీలు
- రేపట్నుంచి కొత్త ఛార్జీలు అమలు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. వివిధ వాహనాలకు కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు ఛార్జీలు పెరిగాయి. కారు, జీపు, లైట్ మోటార్ వాహనాలకు కిలోమీటరుకు 10 పైసలు పెంచారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్ ఎల్సీవీలకు 20 పైసలు పెంచారు. ఈ వాహనాలకు కిలోమీటరుకు ఛార్జీ రూ.3.77 నుంచి రూ.3.94కు పెరుగుతుంది. డబుల్ యాక్సిల్ బస్సులకు కిలోమీటరుకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ వాహనాలకు రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ఓఆర్ఆర్ పై ఐఆర్బీ ఇన్ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది. పెరిగిన ఛార్జీలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయి.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915